## గిరిజనులపై పోడు భూముల కేసులన్నీ రద్దు చేస్తాం: సీఎం కేసీఆర్



**ఆసిఫాబాద్, జూన్ 30 (తీన్మార్ న్యూస్):**

గిరిజనులపై పెట్టిన పోడు భూముల కేసులన్నీ రద్దు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఆసిఫాబాద్, సర్పూర్(టి) నియోజకవర్గాల ఆదివాసీలకు పోడు పట్టాలు, రైతు బంధు చెక్కులు సీఎం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. గతంలో వర్షాకాలం వచ్చిందంటే గిరిజనులు వ్యాధులతో సతమతం అయ్యేవారు. మంచం పట్టిన మన్యం అని పతాక శీర్షికలతో పత్రికల్లో వచ్చేది. కానీ, ఇప్పుడా దుస్థితి లేదు. మిషన్ భగీరథ నీళ్లతో వ్యాధులు రావడం బాగా తగ్గిపోయింది. మారుమూల ఆసిఫాబాద్‌కు కూడా వైద్యకళాశాల తెచ్చుకున్నాం. వార్ధానదిపై వంతెన కావాలని స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అడిగారు. ఇప్పుడే మంజూరు చేస్తున్నా. ఆసిఫాబాద్‌కు ఐటీఐ కావాలని అడిగారు. అది కూడా మంజూరు చేస్తున్నా. నాగమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని కాంగ్రెస్ చెబుతోంది. ధరణి తీసేస్తే మళ్లీ పైరవీకారుల, లంచగొండుల రాజ్యం వస్తుంది. ధరణి ఉండాలా వద్దా మీరే చెప్పండి. రైతుల కోసమే ధరణి తెచ్చాం. నయా పైసా బిల్లు కట్టకుండా ఉచిత కరెంటు ఇచ్చే సదుపాయం దేశంలో ఒక్క తెలంగాణలో మాత్రమే ఉంది. పోడు భూములకు 3ఫేజ్ కరెంటు ఇస్తాం. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు అక్కడ కూడా అమలు చేయాలని మహారాష్ట్ర రైతులు కోరుతున్నారు. లేదంటే తెలంగాణలో కలిపేయాలని మహారాష్ట్రలోని వివిధ గ్రామాల సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు. మహారాష్ట్రలో భారాసకు బ్రహ్మరథం పడుతున్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలకు రూ.25కోట్లు చొప్పున, జిల్లాలోని 335 గ్రామ పంచాయతీలకు రూ.10లక్షల చొప్పున సీఎం ప్రత్యేక నిధి నుంచి మంజూరు చేస్తున్నా" అని సీఎం కేసీఆర్ ప్రకటించారు. కార్యక్రమంలో భారాస ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, బాల్క సుమన్ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


## నేడు జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు

**మహబూబాబాద్, జూన్ 30 (తీన్మార్ న్యూస్) :**




తెలంగాణ రాష్ట్రంలో గ్రూపు 4 పరీక్షలను జులై 1న నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలకు శనివారం సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రూప్ 4 పరీక్షల నేపథ్యంలో ఈ సెలవు ప్రకటిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. దీనికి బదులుగా జూలై 8న రెండవ శనివారం నాడు పని దినంగా ప్రకటించారు.

## మానేరు జలాశయంలో ముగ్గురు పిల్లలతో సహా తల్లి ఆత్మహత్య



**సిరిసిల్ల, జూన్ 30 (తీన్మార్ న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో విషాదం చోటుచేసుకున్నది. శభాష్‌పల్లి వంతెన వద్ద మిడ్ మానేరు జలాశయంలో దూకి ముగ్గురు పిల్లలు సహా తల్లి ఆత్మహత్య చేసుకున్నది. మృతుల్లో నాలుగు నెలల పసికందు కూడా ఉన్నది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉన్నది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ములుగు జిల్లాలో దారుణం

### గర్భిణీని కత్తితో పొడిచిన భర్త

**ములుగు, జూన్ 30 (తీన్మార్ న్యూస్) :**

కట్టుకున్న భార్య గర్భవతి అని చూడకుండా ఓ భర్త కత్తితో పొడిచాడు. ఈ దారుణ ఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో తెల్లవారుజామున చోటు చేసుకుంది. కుటుంబ కలహాలతో గర్భిణిని కత్తితో భర్త పొడిచాడు. ఈ దాడి ఘటనలో మహిళకు తీవ్రగాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. కాగా నిందితుడు అనిల్ పరారీలో ఉన్నాడు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచిన గొప్ప గాయకుడు సాయి చందు

- లక్షలాది మందిని కదిలించిన గొంతు అది
- సీఎం కేసీఆర్ తో నడిచిన గొప్ప ఉద్యమకారుడు అతను
- కొవ్వొత్తుల ర్యాలీలో జిల్లా జాగృతి అధ్యక్షులు డాక్టర్ పి రవీందర్

**ములుగు, జూన్ 30 (తీన్మార్ న్యూస్) :**

అనుగారిన వర్గాల గురించి పాట రూపంలో గలమెత్తిన గొప్ప గాయకుడు, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఉద్యమకారున్ని తెలంగాణ కోల్పోయిందని జాగృతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవీందర్ అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ ప్రముఖ గాయకుడు ఉద్యమకారుడు సాయి చందు మృతికి సంతాపంగా ములుగు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ దగ్గర నుండి కోవత్తుల ర్యాలీగా ప్రదర్శనగా వచ్చి సాయిచంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కొవ్వొత్తులతో సంతాపం తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే విధంగా సాయి చందు అనేక పాటలు పాడారని ఒక ఉద్యమ సమయంలో కాకుండా అన్ని వర్గాల ప్రజల్లో తీసుకురావడం అంబేద్కర్ చరిత్ర అంటరానితనం నిర్మూలన లాంటి అంశాలపై అనేక పాటలు ఆడారని ఆయన గుర్తు చేశారు. లక్షలాది మందిని చైతన్యపరిచిన గొంతు సాయి చందు దేనిని ఆయన అభివర్ణించారు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట నడుస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఉద్యమకారుడు సాయిచంద్ అని సాయి చందు మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని ఆయన మృతి వార్త యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని కంటతడి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి జిల్లా యువజన అధ్యక్షులు కోయిల మహేష్ కళాకారులు గోల్కొండ బుచ్చన్న రేలారే కుమార్ ప్రముఖ మెజీషియన్ మార్త రవి రాగుల శంకర్ కళాకారులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీ భవన నిర్మాణం పనులు శంఖుస్థాపన





### - పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, జూన్ 30(తీన్మార్ న్యూస్):**

మండలంలోని కొత్తగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా రూ. 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, రూ.10 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులక నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, మండల పార్టీ అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గండికోట ఆంజనేయులు, ఎంపిటీసీ లు గొరిగే నర్సింహా, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, రామన్నపేట పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి, కో ఆప్షన్ మెంబర్ అమీర్, నాయకులు బద్దుల రమేష్, నీల దయాకర్, రేఖ యాదయ్య, బత్తుల శంకరయ్య, బద్దం శ్రీనివాస్, బత్తుల ప్రకాష్, వెంకటేశం, చిల్లర అంజనేయులు, అంబటి దుర్గయ్య, రాములు, గండికోట నర్సింహా, పంచాయితీ కార్యదర్శి ఉయ్యాల పావని పంచాయితి రాజ్ ఏఈ గాలయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నాన్న నా దిక్సూచి

నాన్న నా బలం
నాన్నను మించిన ప్రేమ మరొకటి లేదు
నాన్న నా దైవం
నడక నేర్పిన నాన్న!!

నాన్న అంటే ఆకాశమంత ప్రేమ
నాన్న నాకు కొండంత అండ
ఆత్మగాల్కు నాన్న
అనురాగం ఆప్యాయత పంచే నాన్న!!

కన్నవారికి మెతుకు
కన్న బిడ్డకు బతుకు
నిచ్చుటకై నాన్న పరుగు!!

కనిపించే దైవం అమ్మానాన్న
మన సంతోషమే నాన్న సంతోషం
నాన్న ప్రేమ అజరామరం
నాన్న త్యాగమూర్తి.!!



రచన
**దేవులపల్లి రమేశ్**
(కవి, రచయిత)
నంగునూర్, సిద్దిపేట జిల్లా.

## మూగబోయిన విప్లవ సామాజిక స్వరం

(అమర గాయకుడు సాయిచంద్ మృతికి నివాళి)

ఉద్యమ గొంతు మూగబోయింది.
సమర శీల నినాదం దివికేగింది
కాల్లకు గజ్జెలు కట్టి కథన
రంగంలో దూకిన పాట దివికి పయనమైంది.. నాడు తెలంగాణ పోరాట రణ నినాధమై.. నేడు ప్రభుత్వ సంక్షేమ ప్రగతి
పథకాల ప్రచార సారధియై.. తాడిత పీడిత జన గొంతుకై.. దళిత బహుజన ఉద్యమ పాటవై.. కుల వివక్ష అంటరానితనం అంతానికి
అలుపెరుగని పాటల పోరాట యోధుడివై.. పేదల పాట్లు విద్యార్థుల రైతన్న ఆత్మహత్యల నివారణకు నీ పాటతో ధైర్యం కలిగించిన తీరు సమాజం మరిచిపోధు.. రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా.. అంటూ తెలంగాణ అమరులపై సాయిచందు పాడిన పాటతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు.
ప్రభుత్వ ప్రగతి సభల్లో నీ పాట నీ ఆటతో అందరినీ ఆకట్టుకున్నావు.
నీ పాట మాట ఆట యువతకు ఉత్తేజ కెరటం కావాలి.. నీ పాట తెలంగాణ ప్రగతికి బాట ఉద్యమ ఆశయాల సాధనకు ఊతం
విప్లవ వీరుడవై ఉద్యమస్ఫూర్తివై
ప్రగతి శీల ప్రభంజనమై
చేతివృత్తుల చైతన్య శక్తివై
పాటతో ప్రజాఉద్యమ ప్రదాతవై
ఆట పాటలతో అందరి వాడివై
అనతికాలంలోనే కానరాని లోకాని కెల్లావు.

"అగ్నికుండయై మండిన నేల
ఆకు పచ్చగా మారిందనుకుందామా"
అన్న పాటలు పాడి తెలంగాణ ప్రగతిని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన నీ మధుర గొంతు మూగబోయింది.
బానిసత్వం నుండి బతుకు హక్కుల రక్షణ ఉద్యమంలో నీవు చూపిన తెగువ యువతకు మార్గదర్శియై
నీగాన స్ఫూర్తితో యువత ప్రజాస్వామిక తెలంగాణ సాధనకు ఉద్యమించడమే నిజమైన నివాళి



**నేదునూరి కనకయ్య**
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరమ్
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
కరీంనగర్

## రాహుల్ గాంధీ జనగర్జన సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి

- సభ స్థలిని పరిశీలించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, జూన్ 30 (తీన్మార్ న్యూస్):**

ఖమ్మంలో జులై 2న జరిగే రాహుల్ గాంధీ జన గర్జన సభ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన గర్జన సభకు నాయకుడు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ రావడం జరుగుతుంది, కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జనగర్జన సభ విజయవంతం చేయాలని సీతక్క జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల రైతు రుణమాఫీ

- దేశం, రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, జూన్ 30 (తీన్మార్ న్యూస్):**

ములుగు నియోజకవర్గంలోని గుర్రం పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన బొడిగే రవీందర్, బోనాగాని ఏళ్లగౌడ్, మరాఠీ ఎల్లయ్య, తాంద్రసురేష్, ఎండీ మాస్ కాడాల సంపత్, వెంకన్నలక్ష్మణ్, శ్రీపతి వేణు, మొగిలిదుడాపాక దేవేందర్, బోనాల కృష్ణయ్య, మోడెమ్ చేరాలు మందుల కిస్టాక్క, తాళ్ళ పెల్లి స్వరాజ్యంతో పాటు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక వారికి కండువా కప్పి పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తు మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నారని దళితులకు మూడెకరాల భూమి, రైతు రుణమాఫీ, చేస్తానని మాయమాటలు చెప్పి మోసం చేశారు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు లుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి 500ల రూపాయలకే గ్యాస్ సిలిండర్‌ను అందజేయడం జరుగుతుందని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల రైతు రుణమాఫీ రేషన్ కార్డు ఇవ్వడంతోపాటు గతంలో కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి బియ్యంతో పాటు 9 రకాల నిత్యావసర సరుకులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేద కుటుంబానికి అందజేయడం జరుగుతుందని, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు కూలీ బంధు కింద సంవత్సరానికి 12వేల రూపాయల నగదు అందజేస్తామని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, సహకార సంఘం డైరెక్టర్ కోడూరి రమేష్ దామెరుప్పుల సారయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎండీ వసీం తాళ్ళ పెల్లి శ్రీను, సుర నాయక్, మాజీ ఎంపీటీసీ రాంచంద్రు, మాజీ సర్పంచ్ రాపర్తి రాజమౌళి, కొర్రసమ్మయ్య,అజ్మీరా షమా, కొర్ర రాజు, దీప రమేష్, తాంద్ర శ్రీను, తాళ్ళ పెల్లి శ్రీనివాస్, సాగరం భాస్కర్, జీడి రాజు,తాళ్ళ పెల్లిచిరంజీవి, భాను, కోరే శేకర్, సమ్మయ్య, ఎండీ మోహిన్, గ్రామ కమిటీ అధ్యక్షులు మామిండ్ల రాజు, కొండ తిరుపతిచిరంజీవి, బానోత్ సంపత్, చెరుకు కుమార్, గట్టు మహేందర్, గోవింద్, సమ్మయ్యముక్కెర రాజు, కట్టే కోళ్ల వెంకటేష్, పచ్చి మాట్లా రాంబాబు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఖాబిర్ గట్టు శ్రీనివాస్, గుండ్ల సారయ్య కోడూరి రాము, అర్జున, దుడాపాక సది, అరవింద్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట మిల్క్ సొసైటీ చైర్మన్ గా తోట సత్తయ్య గౌడ్

**రాజపేట, జూన్ 30(తీన్మార్ న్యూస్):**





మండలంలోని బేగంపేట గ్రామంలో జరిగిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్మన్, డైరెక్టర్ ఎన్నికలు జరిగాయి చైర్మన్గా రెండవసారి తోట సత్తి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా చింతగారి అంజయ్య, ఎడ్ల బుచ్చిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పాడి రైతులకు ప్రోత్సాహం అందించేలా పాల ధరలు పెంపు విషయాలపై అధికారులతో మాట్లాడి పాల రైతులకు అన్ని విధాల సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల సహకార సంఘం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## సిరిపురం పాల సంఘం చైర్మన్‌గా ఏళ్ల రాణి

రామన్నపేట, జూన్ 30(తీన్మార్ న్యూస్):



మండలంలోని సిరిపురం ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో నూతన డైరెక్టర్లుగా బెడద నరసింహ, బి.సత్తిరెడ్డి ఎన్నిక కాగా శుక్రవారం నిర్వహించిన చైర్మన్ ఎన్నికల్లో సిపిఐ (ఎం) పార్టీకి చెందిన ఏళ్ల రాణి సంతోష్ రెడ్డి చైర్మన్ గా నిర్వహించిన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏళ్లరాణి మాట్లాడుతూ పాడి రైతులు నాపై నమ్మకం ఉంచి చైర్మన్ గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. పాడి రైతులకు సంఘం ఆధ్వర్యంలో అన్ని సేవలు అందిస్తానన్నారు. ప్రతి రైతు పాలను సంఘంలోనే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగిలేటిని కలిసిన వాకిటి



మక్తల్, జూన్ 30(తీన్మార్ న్యూస్):

నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడికి శ్రీహరి పార్టీలో చేరబోతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై పొంగులేటితో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, పల్లూరు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలికవసతులు కల్పించాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు



వలిగొండ, జూన్ 30(తీన్మార్ న్యూస్):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి విద్యాధికారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అదే విధంగా పాఠశాల ప్రారంభం అయినా నెల అయిపోయెందుకు వచ్చినా ప్రభుత్వ పాఠశాలలో సమస్యలతో స్వాగతం పలికిన పరిస్థి ఉంది ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, అందించి పాఠశాలల్లో మౌలిక సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. మండలంలోని ప్రయివేట్ పాఠశాల ఫీజులు అరికట్టలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేములకొండ వంశీ ఫార్దన్, మాసోళ్ల నరేందర్, కంచర్ల శివ, సుదర్శన్, సంజయ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలి

- మొరికి రెండు వైపులా సైడ్ వాల్స్ఎత్తులో నిర్మించాలి



వలిగొండ, జూన్ 30(తీన్మార్ న్యూస్):

వలిగొండ మండల కేంద్రంలో వలిగొండ నుండి, వెలువర్తికి వెళ్లే బీటీ రోడ్డు మధ్యలో వేసిన మోరీల దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు మరియు సైడ్లకు ఎలాంటి సైడ్ వాళ్ళు ఏర్పాటు చేయనందున గతంలో వరద వర్షాకాలంలో వచ్చిన వరదల వలన నీళ్లు రోడ్డుమీద పోవడం వలన నడుచుకుంటూ పోయే బాటా చారులకు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది గత రెండు సంవత్సరాల క్రితం నడుచుకుంటూ వెళ్లే వృద్ధుడు జారిపడి కింద మరణించడం జరిగినది కావున వెంటనే హెచ్చరిక బోర్డు మరియు సైడ్ వాల్స్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# లక్ష్మాపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





- పూర్తి చేసిన పనుల ప్రారంభోత్సవం

రామన్నపేట, జూన్ 30(తీన్మార్ న్యూస్):

మండలం లక్ష్మాపురం గ్రామంలో రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంఖుస్థాపన చేశారు. వీటితో పాటు పూర్తి చేసిన సీసీ రోడ్లు పనులని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, మండల పార్టీ అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సర్పంచ్ ఉప్పు ప్రకాష్, ఉప సర్పంచ్ బత్తిని మహేష్, ఎంపీటీసీ లు గొరిగే నర్సింహా, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, రామన్నపేట పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి, కో ఆప్షన్ మెంబర్ అమీర్, నాయకులు బద్దుల రమేష్, నీల దయాకర్, బత్తుల శంకరయ్య, పి.వీరాస్వామి, అనంత చారి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కార్యదర్శి రమేష్, పంచాయితి రాజ్ ఏఈ గాలయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్నేముల గ్రామంలో పలు అభివృద్ధి పనునులకు శంఖుస్థాపన









- మహిళలతో కలిసి వరి నాట్లు వేసిన నకిరేకల్ ఎమ్మెల్యే
- వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలపై వరి నాట్లు వేస్తూ
- జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేసిన మహిళలు

రామన్నపేట, జూన్ 30(తీన్మార్ న్యూస్):

మండలంలోని నిర్నెముల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామానికి చేరుకుని సమయంలో పొలం లో నాటు పని చేస్తున్న వారిని పలకరించి వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలను గుర్తు చేస్తూ, మహిళలతో కలిసి వరి నాటు చేశారు. అనంతరం గ్రామంలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, మండల పార్టీ అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సర్పంచ్ ముత్యాల సుజాత రవి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీ గొరిగే నర్సింహా, మహేందర్ రెడ్డి, రామన్నపేట పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి, కో ఆప్షన్ మెంబర్ అమీర్, నాయకులు బద్దుల రమేష్, నీల దయాకర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి కమిటి హాల్ ప్రారంభించిన నకరికల్ ఎమ్మెల్యే చిరుమర్తి





రామన్నపేట, జూన్ 30(తీన్మార్ న్యూస్):

మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో యస్ డి ఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన బీసీ కమిటీ హాల్ (గౌడ సంఘం)నకరికల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు ప్రకాష్, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, గౌడ సంఘం అధ్యక్షుడు పబ్బు వీరస్వామి గౌడ్, పెద్ద గౌడ్ వెంకయ్య, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, కమిటీ సభ్యులు భక్తుల వెంకటేశం, కొయ్యగూరి వెంకటేశం, బత్తుల శీను, భీమగాని సాలయ్య, తూర్పునూరు శంకరయ్య, బద్దం గోపాల్, కల్మెర రవి, బత్తిని గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ప్రవేట్ విద్యాసంస్థలతో కుమ్మకైన ఎంఈఓ

- రామావత్ రమేష్ నాయక్



దేవరకొండ, జూన్ 30(తీన్మార్ న్యూస్):

దేవరకొండ లోని స్థానిక కార్యాలయంలో మీడియా సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు రామావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను పట్టించుకునే నాధుడే లేడు రెగ్యులర్ గా టీచర్స్ స్కూల్ కి వస్తున్నారా లేదా అని పర్యవేక్షించాల్సినటువంటి ఎంఈఓ పట్టించుకోవడం లేదు ఎంఈఓ ఆఫీస్ లో ఒక్కో సంతకానికి ఒక్కో రేట్ తీసుకుంటూ విద్య వ్యవస్థను దిగజారుస్తున్నరూ ప్రైవేట్ విద్యా సంస్థలవారు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న, క్వాలిఫికేషన్ లేనటువంటి టీచర్లను పెట్టుకొని అడ్డగోలు ఫీజులు పెంచుతూ పేద తల్లిదండ్రుల ముక్కు పిండి వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలను నియంత్రించవలసిన ఎంఈఓ లు వారితో కుమ్మకై వారు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి ఈనాడు ఒక విద్యాసంస్థను విజిట్ చేయకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు పిల్లల తల్లిదండ్రులను మా స్కూల్లోనే పుస్తకాలు కొనాలి మా స్కూల్లోనే బట్టలు కొనాలని వారి పై ఒత్తిడి చేసి ఒక్కొక్క పిల్లాడి తల్లిదండ్రుల దగ్గర సుమారు బట్టలకు 5000 అని పుస్తకాలకు 5000 అని ఒకటో తరగతి పిల్లాడి పుస్తకాలకు 5000 మరియు బట్టలకు 5000 అని ఇవి కాకుండా బయట నుంచి మరొక వెయ్యి రూపాయల నోటు పుస్తకాలు తీసుకురావాలని వారి జేబులను కొల్లగొడుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల మీద ఇంతవరకు స్థానికంగా ఉన్నటువంటి ఎంఈఓ ఏ ఒక్కరు కూడా వాటిని విజిట్ చేయడం గానీ దాంట్లో పరిస్థితులు ఎట్లా ఉన్నాయి అని చూడడం గాని క్వాలిఫికేషన్ ఉన్నటువంటి టీచర్లను పెట్టారా లేదా అని స్కూల్ ని (విజిట్) పర్యవేక్షించకుండా వాళ్ళు ఇచ్చేటువంటి మామూళ్లకు ఆశపడి పట్టించుకోకుండా ఉన్నటువంటి ఎంఈఓ పైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను మరియు జిల్లా కలెక్టర్, డిఇఓలను మేము బహుజన్ సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ కొండ లలిత, పట్టణ అధ్యక్షుడు అట్టికేశ్వరం దయాకర్ స్వేరో, స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు ఇంజమూరి శేఖర్, బీట్ సెల్ కన్వీనర్ శ్రీరామదాసు, తరుణ్ చారి, జంతుక అనిల్, మతంగి జాన్, అంకురి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్ మరణంకు ప్రభుత్వ వైఫల్యమే కారణం

- ప్రభుత్వ దవాఖానలో అన్ని డాక్టర్స్ పోస్ట్‌లు భర్తీ చేయాలి
- బిఎస్పి జిల్లా అధ్యక్షుడు రుక్మోద్దీన్ డిమాండ్

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 30(తీన్మార్ న్యూస్):



సాయి చంద్ మరణం కు కేసిఆర్ ప్రభుత్వ మే కారణమని, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో అన్ని ప్రభుత్వ, హాస్పిటల్ లలో అరకొర వసతులతో పనిచేస్తున్నాయని మహబూబ్ నగర్ బిఎస్పి జిల్లా అధ్యక్షుడు రుక్మోద్దీన్ అన్నారు. తెలంగాణ సాధన కోసం, కేసీఆర్ ప్రభుత్వం లో రాష్ట్ర గిడ్డంగుల చెర్మన్ కు సాయి చందు కు నగర్ కర్నూల్ జిల్లా లో ప్రభుత్వ హాస్పిటల్ లో గుండె నిపుణులు లేకపోవడంతో సాయి చందు కు సరైన వైద్యం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి భయానకంగా ప్రభుత్వ దవాఖానాలు ఉండటం వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ దావాఖానాలో అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్ లను, వైద్య పరికరాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి సీరియస్ కేసులు ఉమ్మడి జిల్లా కేంద్రం మహబూబ్ నగర్ కు పంపిస్తారని కానీ అక్కడ కూడా ఎలాంటి వైద్యం అందకపోవడం తో హైదరాబాద్ కు పంపే పరిస్థితులు నేటికీ ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం అన్ని ప్రభుత్వ దవాఖాన లో అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

## గోమారపు రాజిరెడ్డి భౌతికయానికి నివాళులు అర్పించి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామా మల్లేష్

ఇబ్రహీంపట్నం, జూన్ 30(తీన్మార్ న్యూస్):

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్మెట్, బండరావిరాల గ్రామంలో గోమారపు రాజిరెడ్డి మరణించిన విషయాని స్థానిక నాయకుల ద్వార తెలుసుకొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామా మల్లేష్ వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ విషాద కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షులు వంగేటి లక్ష్మా రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, బండరావిరాల, చిన్నరావిరాల సర్పంచ్లు కావాడి శ్రీనివాస్ రెడ్డి, తుర్కంటి వనజ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి దంతురి మహేందర్, లింగా రెడ్డి, బీఆరెస్ యువ నాయకులు నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.



# నోటు కోసం ఓటును అమ్ముకోవద్దు

- ప్రజా సమస్యలపై పోరాడే నాయకులను ఎన్నుకోవాలి
- ఆర్డీఎస్ కు రావాల్సిన నిధులు ఎవరి జేబులు నిండాయి? ఎవరి బంగ్లాలోకి వెళ్లాయి
- వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చాలని ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం స్పందించడం లేదు
- రాష్ట్రంలో బీఎస్పీ ఎదుగుదలను చూసి అధికార పార్టీ గుండెల్లో భయం వెన్నుల్లో వణుకు
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్





**అలంపూర్ ప్రతినిధి, జూన్ 30(తీన్మార్ న్యూస్):**

వచ్చే ఎన్నికల్లో ఆధిపత్య పాలకుల ప్రలోభాలకు తమ ఓటును అమ్ముకోవద్దని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ లో పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు రాజకీయాన్ని పెట్టుబడి వ్యాపారంగా మార్చి, రాష్ట్రంలో దోపిడీ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. నడిగడ్డ ప్రజలు ఆధిపత్య పార్టీలు ఇచ్చే డబ్బు,మద్యానికి ఓటును అమ్ముకోకుండా ప్రజా సమస్యలపై పోరాడే నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఆర్డీఎస్ కెనాల్ పూర్తి చేయడంలో అధికార పార్టీ నేతలు పూర్తిగా వైఫల్యం చెందారన్న ఆయన ఎన్నో ఏళ్లుగా ఆర్డీఎస్ కు రావాల్సిన నిధులు ఎవరి జేబులు నిండాయి? ఎవరి బంగ్లాలో ఉన్నాయని ప్రశ్నించారు. తుంగభద్ర వరదల్లో మునిగిన గ్రామాల నిర్వాసితులకు ఇప్పటి వరకూ ఇండ్లు కట్టించలేదని అన్నారు. నియోజకవర్గంలో చాలా గ్రామాలకు కనీసం రోడ్డు సౌకర్యం కల్పించడంలో గత పాలకులు వైఫల్యం చెందారని అన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చాలని ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదన్నారు. కర్ణాటకలో ఎస్టీ కేటగిరిలో ఉన్న బోయలను తెలంగాణలో ఎస్టీ జాబితాలో ఎందుకు చేర్చడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపి పార్టీల్లో పనిచేసే దళిత నాయకులు బానిసత్వం రాజకీయాలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చినా వాళ్లు ఆధిపత్య వర్గాల చేతిలో కీలు బొమ్మలుగా మారుతారాని తెలిపారు. లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత ధరించిన వాచ్ ఖరీదు రూ.20 లక్షలని ఆరోపించారు. బాబాసాహెబ్, కాన్షీరామ్ వారసత్వ రాజకీయాలు చేసే ఏకైక పార్టీ బీఎస్పీనేనన్న ఆయన రాష్ట్రంలో బీఎస్పీ ఎదుగుదలను చూసి అధికార పార్టీ గుండెల్లో భయం, వెన్నుల్లో వణుకు పుడుతుందన్నారు. దొంగ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెదిరింపులకు భయపడుద్దన్న ఆయన ప్రజలను దోచుకుతింటున్న రాజకీయ నాయకులకు వచ్చే ఎన్నికల్లో ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. శాంతినగర్ లో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమం లో మాజీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధార్థ పూలే, రాష్ట్ర నాయకులు పసుపుల బాలస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్ కుమార్, నియోజకవర్గం అధ్యక్షులు తిరుపాల్, నియోజకవర్గం ఇంచార్జి మధు గౌడ్, నియోజకవర్గం ఇంచార్జి కనకం బాబు, మహిళా నాయకురాలు నాగ జ్యోతి, రాజోలి మండల అధ్యక్షులు వెంకటేష్, ఉండవెల్లి మండల అధ్యక్షులు ప్రభుదాస్, మానవపాడు మండల నాయకులు శాంతికుమార్, ఉండవెల్లి మండల నాయకులు అయ్యన్న, అలంపూర్ మండల నాయకులు నాగరాజు, సురేష్, వడ్డేపల్లి మండల నాయకులు మహేందర్, సురేందర్, నాగరాజు నాయుడు, వివిధ మండలాల నాయకులు, అలంపూర్ నియోజకవర్గంలోని ప్రతి బూత్ కమిటీ నుంచి సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికే లబ్ధి





- అభివృద్ధి ప్రజలకు అందట్లేదు
- కేంద్రం ఇళ్లు ఇస్తున్నా కేసీఆర్ కట్టించడంలేదు
- అవినీతికి అడ్డాగా కేసీఆర్ ప్రభుత్వం
- బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- అభివృద్ధి చేసి చూపిస్తాం: సంజయ్
- కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే అప్పులే
- కేసీఆర్‌కు కాంగ్రెస్ ఓ షాపింగ్ మాల్:సంజయ్
- మక్తల్‌లో బీజేపీ గెలుస్తుంది
- కేసీఆర్ కు కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలని నిలదీత
- కేసీఆర్‌వి చిల్లర రాజకీయాలు
- కేసీఆర్.. ఈ దోపిడీ ఇంకెంతకాలం
- బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి తీర్థం
- బిజెపి కండువా కప్పి ఆహ్వానించిన
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**దేవరకద్ర ప్రతినిధి, జూన్ 30(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఒక కేసీఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్న ప్రజలకు మాత్రం అభివృద్ధి ఫలాలు అందడంలేదన్నారు. వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని, ప్రసంగించారు. మక్తల్ లో బీజేపీ గెలుస్తుందని పలు సర్వేలు చెబుతున్నాయన్నారు. కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే తెలంగాణలో రూ.10 లక్షల కోట్లు అప్పులు అవుతాయని తెలంగాణ సంజయ్ విమర్శించారు. రాష్ట్రంలో పండే ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందన్నారు. కేసీఆర్ కు కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ అంటే ఓ దుకాణమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ ఓ షాపింగ్ మాల్ అని, ఎప్పుడు అంటే అప్పుడు కాంగ్రెస్ అనే షాపింగ్ మాల్ నుండి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయవచ్చునని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని పేద ప్రజల కోసం ప్రధాని మోదీ ఇళ్లు మంజూరు చేసినా...కేసీఆర్ వాటిని కట్టించడంలేదన ఆరోపించారు. తెలంగాణలో బీజేపీని గెలిపిస్తే డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అవినీతికి అడ్డాగా మారిందన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును విదేశాల్లో దాచుకుంటున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రధాని మోదీని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు, ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకొంటున్నా పట్టించుకోవడంలేదన్నారు. బీజేపీకి ఒక్కసారి చాన్స్ ఇవ్వాలని, అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని అన్నారు. కేసీఆర్ దోపిడీని ఇంకా ఎంతకాలం భరిద్దాం? అని ప్రశ్నించారు. బిజెపి అధికారంలోకి వస్తేనే.. ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాలు ఎంతగానో శ్రమించాయని అన్నారు. ఎంతో మంది తెలంగాణ ప్రాణ త్యాగాలు చేసి రాష్ట్రాన్ని తెచ్చుకుంటే.. ఒక్క కేసీఆర్ కుటుంబమే గడిచిన 10 ఏళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపణలు చేశారు. రాజకీయాలను కేసీఆర్ అవినీతిమయం చేశారని ఆరోపించారు. తెలంగాణలో తొమ్మిదేళ్ల పాలన కాలంలో కేసీఆర్ రూ.5 లక్షల కోట్ల అప్పు చేశారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని కూడా కేసీఆర్ అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం నాయకులు జలంధర్ రెడ్డి మరియు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు వివిధ గ్రామల ప్రజలు తదితరులు పాలొగొన్నారు.



# మాదిగలను బలోపేతం చేద్దాం

- ఏబీసీడీల కోసం ఏకమై పోరాడుదాం
- ఎమ్మార్పీఎస్-టీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవి కుమార్ మాదిగ

**సూర్యాపేట టౌన్, జూన్ 30(తీన్మార్ న్యూస్):**

ఎమ్మార్పీఎస్-టీఎస్ జిల్లా కమిటీలో ఉన్న రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు కలిసి జులై 1 నుండి 7 వరకు పూర్తి స్థాయిలో మండల, గ్రామ శాఖలను నిర్మాణం చేసుకోవాలని సంఘ జిల్లా అధ్యక్షులు పడిదల రవి కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ పార్కులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 7న సంఘ ఆవిర్భావ దినోత్సవం జరగనున్నందున అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పర్యవేక్షలు చింత బాబు మాదిగ, జిల్లా ఇంచార్జి మరికంటి అంబేద్కర్, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశానుసారం సంఘాన్ని బలోపేతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు, పల్లెటి లక్ష్మణ్, పాల్వాయి సూరయ్య, వెంకట్ నారాయణ, పెంటయ్య, కనుక జానయ్య, బొజ్జ పరశురాం, కొమ్ము రామయ్య, సైదులు, కాటమయ్య రమణ, తదితరులు పాల్గొన్నారు.



## సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం పునరుద్ధరణ చేయాలి

- జాయింట్ కలెక్టర్ తిరుపతి రావుకి వినతి పత్రం



**యాచారం, జూన్ 30(తీన్మార్ న్యూస్):**

మేడిపల్లి నక్కర్త గ్రామంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం పునరుద్ధరణ గురించి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ యస్ తిరుపతి రావు కి మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం ఆద్వర్యం లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డు సభ్యులు సంగెం మల్లేష్, మేకల నాగరాజు, గడ్డం శ్రీలక్ష్మి, కుమార్,కలకొండ లావణ్య, అంజయ్య, దేంది కీర్తి, మధుకర్ రెడ్డి, జమ్మ మహేందర్, నల్లోల చంద్రయ్య,బన్నె జంగయ్య, తాండ్ర మహేష్, బేత జంగయ్య, ఆడాల శ్రీకాంత్, ఎరకలి సురేష్, ఆడాల భాస్కర్, అరెపల్లి పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ



**అడ్డగూడూరు, జూన్ 30(తీన్మార్ న్యూస్):**

అన్నపూర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదుకుంటున్న విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే శుక్రవారం అడ్డగుడూర్ మండలంలోని ధర్మారం ఉప సర్పంచ్ మేకల సుజాత జగన్ ప్రోత్సాహంతో, వెల్దేవి సర్పంచ్ పిల్లి శ్రీకళ సుందర్ సూచనతో పాఠశాలలో నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ అడ్డగుడూర్ మండలం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థులు ఏ విధంగా కూడా చదువుకు దూరం అవొద్దని, వారికి అన్నపూర్ణ ఫౌండేషన్ తరపున సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు నోట్ బుక్స్, పంపిణీ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంటిపల్లి సతీష్ యాదవ్, బుర్రు అనిల్ కుమార్, నిర్మల వెంకటేష్, నిర్మల సందీప్, రొడ్డ బిక్షం, మల్లేష్, సందీప్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్‌గా జిట్టా కిషన్ యాదవ్



**తుర్కపల్లి, జూన్ 30(తీన్మార్ న్యూస్):**

మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో శుక్ర వారం నిర్వహించిన ప్రాథమిక పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికల్లో నూతన ఛైర్మెన్ గా కాంగ్రెస్ పార్టీ కి చెందిన యువజన నాయకుడు జిట్ట కిషన్ యాదవ్ ఎన్నికయ్యారు. అదేవిధంగా నూతన డైటరెక్టర్లుగా కొడారి రామస్వామి, ఎద్దు నర్సింలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చైర్మెన్, డైరెక్టర్లను శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీసం రాజయ్య, వార్డు సభ్యులు గుంటి మల్లేశ్ యాదవ్, జేరిపోతుల చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పుల మల్లేశం, ఐలయ్య, కో ఆప్షన్ సభ్యులు దేవరుప్పుల బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ దానబోయిన మల్లేశం, నాయకులు పల్లపు వెంకటయ్య, బాల్ నర్సయ్య, కృష్ణ, ప్రవీణ్, ఉప్పలయ్య, సత్తయ్య, సాయి తదితులున్నారు.

## టైమర్ను గ్రామానికి అందించిన ర్యాకల శ్రీనివాస్

**భువనగిరి, జూన్ 30(తీన్మార్ న్యూస్):**



మండలంలోని తాజ్పూర్ గ్రామంలో శుక్రవారం రోజున బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ పదివేల రూపాయల వ్యయంతో టైమర్ను అందించి, బిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరము గ్రామం మొత్తము స్ట్రీట్ లైట్లు గురించి టైమర్స్ మొత్తం బిగించడం జరిగిందని, మరొక్క ఒక కొత్త ట్రాన్స్ఫార్మర్ వచ్చినందున దానికి ట్రైమరు లేనందున గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ గా నన్ను అడగగా నేను టైమర్ ఇప్పియడం జరిగిందని అన్నారు. గ్రామస్తులు, ఎలక్ట్రిసిటీ సిబ్బంది ర్యాకల శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి పార్టీకి ముకుమ్మడి రాజీనామాలు





- బిజెపి పార్టీలో దళితులకు గుర్తింపు లేదు
- మన పర భేదం లేకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి
- మూడోసారి మంత్రి జగదీష్ రెడ్డి గెలుపుతోనే మరింత అభివృద్ధి
- బిజెపి పార్టీకి రాజీనామా చేసిన దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వల్దాస్ ఉపేందర్, పలువురు నాయకులు
- త్వరలో మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరనున్నట్లు ప్రకటన

**సూర్యాపేట టౌన్, జూన్ 30(తీన్మార్ న్యూస్):**

జిల్లా కేంద్రంలో రాజీవ్ నగర్ లో బిజెపి జెండా పట్టి 9 ఏండ్లు అవుతున్న పార్టీలో సరైన గుర్తింపు లేదని అందుకే ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో త్వరలో బిఆర్ఎస్ లో చేరనున్నట్లు బిజెపి పార్టీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వల్దాస్ ఉపేందర్ ప్రకటించారు. శుక్రవారం స్థానిక ఎస్ఆర్ఎన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీకి చెందిన బలుగురు రాజు, లక్ష్మణ్ లతో కలసి ఆ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి మాట్లాడారు. బిజెపి పార్టీలో దళితులకు సరైన గుర్తింపు లేదని ఇప్పటికైనా గుర్తింపు వస్తుందని ఇన్నేళ్ల కాలంలో ఎదురు చూశానని, ఇక గుర్తింపు వస్తుందనే ఆశ లేదన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో గతంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి చేస్తుందని మేము కనులారా చూస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు కేవలం టిఆర్ఎస్ వాళ్లకే వస్తాయన్న అపోహలు మిగతా పార్టీల్లో ఉన్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తన పరవేదం లేకుండా అన్ని పార్టీలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అందుకు నేనే ఉదాహరణ అన్నారు. నేను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ రుణం తీసుకోవడమే కాకుండా నా తండ్రి వైద్యానికి ఎల్ఓసి రెండున్నర లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. అదే నా కుమార్తె వివాహానికి కల్యాణ లక్ష్మీని మంత్రి జగదీష్ రెడ్డి అందజేశారన్నారు. 2014 కు ముందు తాను చిన్న తరహా పరిశ్రమను నడిపే వాడినని కరెంటు లేకపోవడంతో నష్టం వచ్చి తీసివేసినట్లు తెలిపారు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంటులో చిన్న తరహా పరిశ్రమలు వ్యాపారాలు చేస్తూ బతికి ఉన్నాయన్నారు. గతంలో పబ్లిక్ నల్లాల వద్ద లైన్లు కట్టే మహిళలు నేడు ఎలాంటి కొట్లాటలు లేకుండా ఇంటి వద్దకే మిషన్ భగీరథ మీరు అందజేస్తున్న ఘనత మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. మంత్రి చేస్తున్న అభివృద్ధిని మేము కండ్లరా చూస్తున్నాం కాబట్టే బిజెపి పార్టీకి రాజీనామా చేసి త్వరలో టిఆర్ఎస్ లో చేరుతున్నామన్నారు. బిజెపిలో క్రైస్తవులకు సముచిత స్థానం లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి క్రైస్తవులకు పెద్దపీట వేశారన్నారు. ఎస్ డి ఫ్ నిధులు కోటి 50 లక్షలతో చర్చిలను అభివృద్ధి చేయడమే కాకుండా నాలుగు ఎకరాల భూమి సమాధుల తోటకు కేటాయించి 50 లక్షలతో అభివృద్ధి చేస్తున్న ఘనత మంత్రి జగదీశ్ రెడ్డిదే అన్నారు. అలాగే క్రైస్తవ భవన్ కు రెండు ఎకరాల భూమి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంత అభివృద్ధి చేస్తున్న అన్న జగదీష్ రెడ్డి అడుగులో అడుగు వేసేందుకు తామంతా బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు వివరించారు. సూర్యాపేట ప్రజలు మంత్రి జగదీష్ రెడ్డిని మూడోసారి గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బిజెపి పార్టీకి రాజీనామా చేసిన వారిలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు బలుగూరి రాజు, ఓబిసి మోర్చా పట్టణ కార్యదర్శి సోమ గాని లక్ష్మణ్, మహేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్ గాండ్ల నర్సింగరావును సన్మానించిన వట్టిపల్లి శ్రీనివాస గౌడ్



**రాజాపేట, జూన్ 30(తీన్మార్ న్యూస్):**

రాజపేట లోని మదర్ డైరీ పరిధిలోని పాల సొసైటీ చైర్మన్ గా ఏడవసారి ఎన్నికైన బిజెపి నాయకులు గాండ్ల నర్సింగరావును శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. గత ఆరు సంవత్సరాలుగా సొసైటీ అభివృద్ధి కోసం, పాడి రైతుల సంక్షేమం కోసం గాండ్ల నర్సింగరావు చేస్తున్న సేవలు కృషి అభినందనీయమని అన్నారు. మదర్ డైరీ పరిధిలోని పాడి రైతులకు నాలుగు రూపాయల ఇన్సెంటివ్ మంజూరి అయ్యేందుకు గాండ్ల నర్సింగరావు చేసిన కృషి వెలకట్టలేనిదని వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, పాల సంఘం సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు, మాజీ సర్పంచి బిళ్ళకుదురు బాలయ్య, బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, టౌన్ ప్రెసిడెంట్ ఎర్రగోకుల వినోద్ , స0గేమ్ మధు, భూక్య శ్రీనివాస్ నాయక్, కోయ మధు, పెంట వెంకటేష్, చిన్నం శశి, గణేష్, రాజు, నూతన డైరెక్టర్ చిగుళ్ల సిద్ధులు, బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు చైర్మన్ నర్సింగరావును నూతన డైరెక్టర్ గా ఎన్నికైన చిగుళ్ల సిద్ధులు లను వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ సన్మానించి అభినందించారు.

## 33వ సారి పాల సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బీర్ల ఐలయ్య

- పాడి రైతుల ఆశీర్వాదంతో ఆలేరుకు సేవ చేసే భాగ్యం లభించిందన్న బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, జూన్ 30(తీన్మార్ న్యూస్):**

యాదగిరిగుట్ట మండలం, సైదాపూర్ గ్రామంలో శుక్రవారం 33 వ సారి పాల సంఘం చైర్మన్ గా టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య పాడి రైతులకు ధన్యవాదాలు తెలిపారు. సైదాపూర్ కే కాకుండా రైతుల ఆశీర్వాదం తో ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా సేవ చేసే అవకాశం కల్పించిన రైతుల ధన్యవాదాలు తెలిపారు. వచ్చే దసరాకు ప్రతి రైతుకు ఐదువేల రూపాయల చొప్పున బోనస్ అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు పలువురిని ఆయన శాలువాతో సత్కరించారు.

## మైనర్ బాలిక, కుమారుడు మిస్

- ఆచూకీ కనుగొన్న దిశ పోలీసుల

**బాపట్ల,జూన్30(తీన్మార్ న్యూస్) :**

మైనర్ బాలిక, కుమారుడు కనిపించడం లేదని ఓ తల్లి దిశకు కాల్ చేసి ఫిర్యాదు చేసింది. ఈ సంఘటన బాపట్ల జిల్లా చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రజియా అనే మహిళ నివాసం ఉంటోంది. తనకు 14 సంవత్సరాల కూతురు, ఓ కొడుకు ఉన్నారు. గురువారం సాయంత్రం ఇంటి నుండి వెళ్లిన ఇద్దరు రాత్రి అయినా రాలేదు. రజియా చుట్టుపక్కల ఎంత వెతికినా వారి ఆచూకీ లభించలేదు. భయాందోళనకు గురైన తల్లి దిశకు కాల్ చేసి ఫిర్యాదు చేసింది. నిముషాల వ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలను సేకరించారు. చీరాల నవాబ్ పేటలో నివసిస్తున్న రఫీ, సల్మాన్ అనే స్నేహితుల నివాసంలో ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సంబంధిత లొకేషన్ కు దిశ టీం చేరుకొని మైనర్ బాలికను, అబ్బాయిని క్షేమంగా తల్లికి అప్పగించారు. భయంతో దిక్కుతోచని పరిస్థితుల్లో దిశ గుర్తొచ్చి కాల్ చేశానని రజియా పేర్కొంది. సమాచారం అందించిన వెంటనే పిల్లల ఆచూకీ కనిపెట్టి క్షేమంగా అప్పగించిన పోలీసులకు తల్లి రజియా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## సోషల్ మీడియా నిబంధనల్లో సంస్కరణలు

- జూలై 5 న విజయవాడలో సెమినార్
- సోషల్ మీడియాపై న్యాయ, పోలీస్ వ్యవస్థల్లో సమీక్షలు
- జుగుప్సాకరమైన పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు
- వ్యక్తిత్వ హననం జరుగుతోంది: వాసిరెడ్డి పద్మ

**అమరావతి,జూన్30(తీన్మార్ న్యూస్) :**

సోషల్ మీడియా నిబంధనల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మహిళ కమిషన్ అధ్యక్షురాలు వాసిరెడ్డి పద్మ తెలిపారు. శుక్రవారం సచివాలయం లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ మహిళలపై పైశాచికత్వానికి పరాకాష్టగా సోషల్ మీడియాలో పోస్టింగులు ట్రోల్ చేయడం రాతియుగంలో కూడా లేని హీనత్వాన్ని తలపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, వారి కుటుంబ సభ్యులకు చెందిన మహిళలపై అసభ్యకరమైన పదజాలంతో పాటు అశ్లీల చిత్రాలు, అక్రమ సంబంధాల వంటి కట్టు కథల పోస్టింగులు సోషల్ మీడియాలో ట్రోల్ అవ్వడం ఎంతో జుగుప్సాకరమైన విషయం అన్నారు. యు.కె. లో ఉంటున్నటు వంటి ఒక మహిళ రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో ఉన్నవారి కుటుంబ మహిళలపై సోషల్ మీడియాలో ఎంతో బాధాకరమైన పోస్టులు పెట్టడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. అయితే అటువంటి వారిని ప్రతిపక్షాల వారు సమర్ధించడం అనేని ద్వంద నీతికి నిదర్శనమన్నారు. ఇటువంటి సందేశాలు ఇవ్వడం ద్వారా వారు సమాజానికి ఎటు వంటి సంకేతాలు ఇస్తున్నారు అనే విషయాన్ని ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చైర్ పెర్సన్ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో పోస్టుకు పోస్టు పెట్టడమే సమాధానం కాదని, ఎంతమాత్రం సమర్ధనీయం కూడా కాదని ఆమె స్పష్టం చేశారు. సోషల్ మీడియా సమాజంలో సృష్టించే దారుణాతి దారుణమైన పరిస్థితులను నియంత్రించడంలో న్యాయ, పోలీస్ వ్యవస్థలు కూడా ఏమీ చేయలేని పరిస్థితులో ఉండటం వల్ల సమస్య మరింత జఠిలం అవ్వడానికి దారితీస్తున్నదన్నారు. సోషల్ మీడియా దాడిని యాసిడ్ దాడులు, హత్యాయత్నాలతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. వ్యక్తిత్వ హననం హత్య కంటే దారుణంగా మారినప్పుడు చట్టాలకు పదును పెట్టి అదుపుతప్పున సోషల్ మీడియాను కట్టడి చేయాల్సిన అవసం ఎంతో ఉందన్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో సంస్కరణలు తీసుకురావల్సిన ఆవశ్యకతపై పలువురి సూచనలు, సలహాలను స్వీకరించేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో జూలై 5న విజయవాడలో ఒక సెమినార్ ను నిర్వహించనున్నట్లు మహిళా కమిషన్ చైర్ పెర్సన్ వాసిరెడ్డి పద్మ తెలిపారు. సమాజంలోని మేధావులు, సంఘ సంస్కర్తలు, విద్యావంతులు ఈ సెమినార్ లో పాల్గొని సోషల్ మీడియాలో సంస్కరణలు తీసుకువచ్చేందుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా తమ కార్యాలయానికి మెయిల్ ద్వారా కూడా సూచనలు, సలహాలు ఇవ్వవచ్చని ఆమె తెలిపారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాదానం చెపుతూ తమ కమిషన్ కు వచ్చిన పిర్యాధులు అన్నింటిపై సత్వరమే చర్యలు తీసుకోనేందుకు పోలీస్ శాఖకు ముఖ్యంగా సైబర్ క్రైం వారికి పంపించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

## ఉభయగోదావరి జిల్లాల్లో జనసేన జెండా ఎగరాలి

**భీమవరం,జూన్30(తీన్మార్ న్యూస్) :**

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో జనసేన జెండా ఎగరాలని జనసేనాని పవన్‌కల్యాణ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వారాహి యాత్రలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో పర్యటించారు. ఆయన కార్యకర్తలు, నేతలను ఉద్దేశించి మాట్లాడారు. కాకినాడలో నేరస్థులను ఎదుర్కోవాలంటే చట్టం తెలిసిన బలమైన నాయకుడు కావాలని ఆకాంక్షించారు. ఇక గోదావరి జిల్లాల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా రాకూడదన్నారు. ఇది కష్టమేనని తెలుసు.. అయినా కూడా లక్ష్య సాధన దిశగా అందరూ పనిచేయాలని కోరారు. తాను అమ్ముడుపోవాలనుకుంటే అది చాలా తేలికైన పని అని చెప్పు కొచ్చారు. వ్యక్తిగతంగా ఏ పదవో.. ఏ మంత్రి పదవో అడిగితే సరిపోతుందన్నారు. కానీ తాను ఆలోచించేది కార్యకర్తల కోసమేనని స్పష్టం చేశారు. తనకు నిరాశ నిస్పృహలు ఉంటాయి.. కానీ కొంతమంది నాయకుల రాక వలన కొత్త ఉత్సాహం వస్తుందని పవన్‌కల్యాణ్ చెప్పుకొచ్చారు. వైసీపీ జెండా ఎగరకూడదన్నది.. ఎవరెస్ట్ ఎక్కడం కంటే ఎంతో సులభమన్నారు. కాకినాడ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, కాకినాడ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ ఛైర్మన్ తోట సుధీర్ శుక్రవారం భీమవరంలో జరిగిన కార్యక్రమం లో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. వైసీపీ గెలవకూడదు అనడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. వైసీపీ పాలనలో యువతకు ఉపాధి లేదు.. రైతులకు లాభం సంగతి పక్కన పెడితే కనీసం గిట్టుబాటు ధర దక్కడం లేదు. గిట్టుబాటు కల్పించకపోగా ప్రతి బస్తాకీ రూ.వంద చొప్పున దోచుకుంటున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయి. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు. సగటు యువతకు ఉపాధి, రైతుకి గిట్టుబాటు ధర లాంటివి సాధించాలంటే చట్టాల మీద అవగాహన ఉన్న వ్యక్తుల సమూహం అవసరం. తోట సుధీర్ లాంటి వ్యక్తుల రాకతో పార్టీ బలంగా పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేరస్తులను ఎదుర్కోవాలంటే చట్టాల మీద అవగాహన ఉన్న వ్యక్తుల మద్దతు అవసరం అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను అధిగమించి ముందుకు వెళ్లాలన్నా చట్టాల మీద సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులు కావాలన్నారు. రాజకీయాల్లోకి పోరాట పటిమ, విలువలు ఉన్న వారు రావాలన్నది తన ఆకాంక్ష అని అన్నారు. ప్రముఖ న్యాయవాది తోట సుధీర్ లాంటివారు జనసేన పార్టీలో చేరికతో అది నెరవేరిందన్నారు. సుధీర్ తో వ్యక్తిగత సాన్నిహిత్యం ఉన్నా ఎప్పుడూ రాజకీయాల్లోకి రమ్మని ఆహ్వానించలేదు. వారి కుటుంబం మొత్తం మద్దతు ఇచ్చి పంపారు.

## చిరు మనవరాలి పేరు క్లీంకార

- అమ్మవారి శక్తి స్వరూపం
- లలితా సహస్రనామం నుంచి సేకరణ
- ట్వీట్ చేసిన మెగాస్టార్ చిరంజీవి

**హైదరాబాద్,జూన్30(తీన్మార్ న్యూస్) :**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ,ఉపాసన కొణిదెల దంపతులు పది రోజుల క్రితం తల్లిదండ్రులు అయ్యారు. ఈ సంగతి అందరికీ తెలుసు. మెగాస్టార్ ఇంట మహాలక్ష్మి అడుగు పెట్టిందని అభిమానులు సంబరాలు చేసుకున్నారు. కొణిదెల, కామినేని కుటుంబాలు చిన్నారి రాకతో సంతోషంలో మునిగాయి. లేటెస్ట్ అప్డేట్ ఏమిటంటే... ఈ రోజు ఆ అమ్మాయికి పేరు పెట్టారు. మెగా మనవరాలికి క్లీంకార కొణిదెల అని పేరు పెట్టినట్లు చిరంజీవి ట్వీట్ చేశారు. లలిత సహస్ర నామం నుంచి పేరు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. క్లీంకార పేరు ప్రకృతి స్వరూపాన్ని సూచిస్తుంది. అమ్మవారి 'శక్తి'ని నిక్షిప్తం చేస్తుంది. ఆ పేరులో శక్తివంతమైన వైబ్రేషన్ ఉంది. మా చిన్నారి పెరిగి పెద్ద అయ్యే కొలదీ ఆ లక్షణాలను పుణికి పుచ్చుకుంటుందని, తనలో నిక్షిప్తం చేసుకుంటుందని నమ్ముతున్నాను' అని చిరంజీవి పేర్కొన్నారు. ఇంగ్లీష్‌లో విడదీసి రాసేలా చూడడంతో క్లిన్, కార అని కొందరు పలుకుతున్నారు. రామ్ చరణ్, ఉపాసన దంపతుల బిడ్డకు 'మెగా ప్రిన్సెస్' అని ఆల్రెడీ అభిమానులు ముద్దుగా పిలవడం మొదలుపెట్టారు. శుక్రవారం మెగా ప్రిన్సెస్ కోసం ఓ ఫంక్షన్ చేశారు. మనవరాలిని మెగాస్టార్ చిరంజీవి ఉయ్యాలలో వేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాసన తల్లిదండ్రులు... అనగా వియ్యంకుల వారితో కలిసి దిగిన ఫోటోను చిరంజీవి షేర్ చేశారు. సాధారణంగా చిన్నారి పుట్టిన 21వ రోజున బారసాల వేడుక చేస్తారు. ఆ రోజు బిడ్డను ఉయ్యాలలో వేయడం, పేరు పెట్టడం చేస్తారు. చిరు మనవరాలు జన్మించి పది రోజులు మాత్రమే అయ్యింది. అయినా పదోరోజే అమ్మాయికి నామకరణం చేశారు.

## ధరణి ఎత్తేస్తే రైతుబంధు రాదు

- ఆసిఫాబాద్ సభలో మరోమారు కేసిఆర్ హెచ్చరిక

**ఆసిఫాబాద్,జూన్30(తీన్మార్ న్యూస్) :**

ధరణి వెబ్‌సైట్‌పై మరోమారు సిఎం కీలక వ్యాఖ్యలు చేశారు. ధరణి ఎత్తేస్తే రైతుబంధు రాదని తేల్చేశారు. మళ్లీ దళారుల చుట్టూ రైతులు తిరగాల్సి వస్తుందని అన్నారు. ధరణి ఉండాలా వద్దా అంటూ చేతులెత్తాలని సభికులను కోరారు. ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణ వచ్చాకే గిరిజన, తండాలను డెవలప్ చేశామని సీఎం కేసీఆర్ అన్నారు. ఒకప్పుడు అంటురోగాలతో ఉమ్మడి ఆదిలాబాద్ తల్లడిల్లిపోయిందని, ఇప్పుడు పరిస్థితి మొత్తం సద్దుమణిగిపోయిందని అన్నారు. తెలంగాణ వచ్చింది కాబట్టే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు అయిందని అన్నారు. రెండు మూడు నెలల్లో మారుమూల తండాలకు, పొలాలకు కూడ త్రీ ఫేస్ కరెంట్ ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ధరణిపై కాంగ్రెస్ నేతలు అవాకులు, చవాకులు పేల్చుతున్నారని అన్నారు. ధరణి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ నేతలు మాత్రం తీసేయాలని అంటున్నారని అన్నారు. ధరణి వల్లే భూములు ఇతరుల పేరు మీదకు మార్చడం కుదరదని, రైతు మరణించగానే రూ.5 లక్షల బీమా అందుతోందని అన్నారు. ధరణి లేకపోతే దళారీల రాజ్యం వస్తుందని, రకరకాల ఇబ్బందులు వస్తాయని అన్నారు. అదే తీసేస్తే రైతుబంధు కూడా అందే పరిస్థితి కూడా ఉండబోదని అన్నారు. మహారాష్ట్రలో కూడా ప్రజలు బీఆర్ఎస్ పథకాల పట్ల ఆకర్షితులు అవుతున్నారని, మాకు కూడా ఆ పథకాలు కావాలని అక్కడి ప్రభుత్వాన్ని కోరుతున్నారని అన్నారు.

## పోలవరం జాతీయప్రాజెక్టు అయితే..

- నిర్వాసితుల సమస్యలూ జాతీయ సమస్యలే
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు స్పష్టీకరణ

**జంగారెడ్డిగూడెం,జూన్30(తీన్మార్ న్యూస్) :**

పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు అయితే నిర్వాసితుల సమస్యలు కూడా జాతీయ సమస్యలే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. జంగారెడ్డిగూడెం బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రజల జీవన్మరణ సమస్యపై సాగుతున్న యాత్రనాతో పాటు వందలాది మంది యువతీ, యువకులు అందులోనూ మహిళలు అత్యంత పట్టుదలతో యాత్ర సాగిస్తున్నారు. సముచితమైన కోరికకు సంఘీభావం తెలుపుతున్నారు. చివరికి అధికారపార్టీకి చెందిన సర్పంచ్, ఎమ్.టి.సిలు మద్దతు ఇచ్చారు. ఇది ఒక పార్టీ సమస్య కాదు. ఇప్పటికి చీఫ్ సెక్రటరీని, గవర్నర్ ని కలిసి లేఖ ఇచ్చాము. భవిష్యత్ లో నీటిపారుదల శాఖమంత్రిని, రాష్ట్రపతిని కలుస్తాము. రాష్ట్రపతి గిరిజన బిడ్డ, ఆమెను అవమానించిన ప్రధాని గిరిజన సమస్యలు పట్టించుకుంటాడని అనుకోవాల్సిన పని లేదు. మనం మాత్రం గిరిజన బిడ్డగా సమస్యను పరిష్కరించాలని రాష్ట్రపతికి వినవించాలి. తెలుగుదేశం గిరిజన నిర్వాసితుల సమస్యలే మా ప్రధానమైన ఎడెండా అని ప్రకటించాలి. 500 మంది మేధావులు బిజెపికి వ్యతిరేకంగా నిలబడాలని ప్రకటించారు. ఆ ప్రకటనను సిపిఎం ఆహ్వానిస్తుంది. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి గోరికట్టాల్సిందే. కార్మిక వర్గం నాయకత్వం మె?త్తం పాదయాత్రలో పాల్గోని మద్దతు వచ్చినందకు కృతజ్ఞతలు. పోలవరం నిర్వాసితులకు 1వ తేదీన కార్మిక వర్గం సంఘీభావం తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాము' అని అన్నారు.

## యువతి మిస్సింగ్ కేసు ఛేదించిన దిశ పోలీసులు

**గుంటూరు,జూన్30(తీన్మార్ న్యూస్) :**

పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే సంగీత అనే యువతి కనిపించడం లేదని కుటుంబసభ్యులు దిశ ఎస్ఓఎస్ కు కాల్ చేసి ఫిర్యాదు ఇచ్చారు. గుంటూరు లోని ఓ వస్త్ర దుకాణంలో సంగీత పనిచేస్తోంది. గురువారం ఉదయం డ్యూటీ కి వెళ్లిన సంగీత రాత్రి అయినా ఇంటికి రాలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ ఉండటం, అర్ధరాత్రి అయినా ఆచూకీ లభించకపోవడంతో తల్లిదండ్రులు దిశకు కాల్ చేసి సహాయం కోరారు. కేవలం ఎనిమిది నిముషాల వ్యవధిలో వెంగళరావు నగర్ నివాసం ఉంటున్న బాధితుల ఇంటికి దిశ పోలీసులు చేరుకున్నారు. యువతి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెదకాకాని పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. టవర్ లొకేషన్, టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా అనంతపురం లోని స్నేహితుడి ఇంట్లో యువతి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇంట్లో జరిగిన గొడవ కారణంగానే అనంతపురం వెళ్లినట్లు యువతి స్పష్టం చేసింది. సంగీత క్షేమంగా ఉందనే విషయాన్ని తల్లిదండ్రులకు వివరించారు పోలీసులు.